# కథాసంగ్రహము

శ్రీకృష్ణుని పవిత్ర జన్మదినమున ద్వారకానగర మంతయును ఉత్సవములతోను, నృత్యగీతాది వాద్యాలంకారములతోను కలకల లాడుచుండెను. వైష్ణవ భక్తాగ్రేసరుడగు గరుత్మంతుడు శ్రీకృష్ణునియెదుట నృత్యముచేసి అతని నానందింప జేసెను.

నాగజాతికి ఆజన్మవిరోధియైన గరుత్మంతుడు నాగరాజును మడియింప సర్వదా ప్రయత్నించుచుండెను. నాగరాజు నారద ప్రేరణచే శ్రీకృష్ణుని శరణువేడును. సర్వశక్తుడు శ్రీకృష్ణుడు నాగరాజున కభయ మిచ్చి కాపాడును. తానే అనంత జవసత్వ సంపన్నుడననియు, తన కెదురేదియు లేదనియు గర్వించియున్న గరుత్మంతుడు శ్రీకృష్ణుని లెక్కసేయక యెదిరించెను.

సకలకాంతానీకములో తనకన్న సౌందర్యవతులు లేరనియు సకల భువన మోహనుడైన శ్రీకృష్ణుని సమ్మోహింప చేయగలిగినది తన ప్రేమ చేతనే యనియు సత్యభామ గర్వించి సవతులనందరను తూలనాడి భక్తవశంవదుడును, రుక్మిణీలోలుడునైన శ్రీకృష్ణుని తత్వము నెరుగలేక మంత్ర, తంత్రోపాయములచే నైన అతని తన విధేయునిగా చేసుకొనుటకు ప్రయత్నించుచుండును.

ద్వాపరమున తానే శాసనకర్తననియు తనకన్న అధికు డెవ్వడును లేడనియు గర్వించియున్న బలరాముడు తన సభాభవనమున పాండవులను శ్రీకృష్ణ నారదుల సమక్షమున అవమానించుటచే భీమార్జునులు వాదప్రతివాదములుచేసి అతని వాదములను పూర్వపక్షము చేయుదురు. దానికంతకును కారణము శ్రీకృష్ణుని పాండవపక్షపాతమే యనియు, తన యాధిక్యత నిలబెట్టుకొనుటకు సర్వశక్తుడగు శ్రీకృష్ణునైనను ధిక్కరించెదననియు బలరాముడు ప్రతిన బూనును.

గరుడ, బలరామ, సత్యభామల గర్వాలాపము లాలకించి వారికి తగిన ప్రాయశ్చిత్తము చేయనెంచి నారదుడు శ్రీకృష్ణుని పురికొల్పును. శ్రీకృష్ణు డందులకు కాలము రావలెనని చెప్పి సంవిధానము సమకూర్చుటకు నారదుని నియమించును.

# 1943-44

1 పంతులమ్మ
2 త్యాగరాజు
3 త్రిలోకసుందరి
4 భీష్మ
5 ఊర్వశి
6 సంసారనారద

## విడుదలలు

## *Ready for Booking*

పతిభక్తి
ప్రహ్లాద
దక్షయజ్ఞం
మహానంద
జరాసంధ

కాళిదాసు
జీవన్ జ్యోతి
దశావతారములు
పృథ్వీపుత్రి
వగైరా

*Sole distributors*

**POORNA PICTURES,**
**BEZWADA.**



బలరామ హనుమంతుల యుద్ధ మతివిచిత్రగతుల సాగుచుండెను. బలరాముని ప్రయత్నమేమియు ఫలింపకుండెను. ఎట్టకేలకు హనుమంతు డజేయుడని గ్రహించి బలరాముడు రణరంగమునుండి మెల్లగా గృహాంగణము జొచ్చెను.

ఇంకెవరు యుద్ధమునకు వత్తురాయని యెదురుచూచుచున్న హనుమంతునకు నారదు డగుపడి అన్నయగు బలరాముని హింసించి భగవంతుడగు శ్రీకృష్ణునికి యెడతెగని అపరాధముచేసి అతని యాగ్రహమునకు పాత్రుడవైతివని హనుమంతునకు దెలియచెప్పును. అందులకు హనుమంతుడు రాముని కన్న వేరుదైవము లేదనియు శ్రీకృష్ణుని భగవత్తత్వ మేపాటిదో పరీక్షింతుననియు చెప్పి ద్వారకాపురమునంతయు నల్లకల్లోలము చేయును.

భయార్తులగు ప్రజలు తమకు రక్షణోపాయము కల్పింపుమని శ్రీకృష్ణుని వేడుదురు. బలరామ నారదులుకూడ యీ విపత్తునుండి యే విధముచేనైన తప్పింపుమని కోరుదురు. శ్రీకృష్ణుండు విజృంభించిన వీరాంజనేయులు శాంతించుటకు ద్వారకాపురమంతయు మారుమ్రోగునట్లు ప్రజలు శ్రీరామ సంకీర్తనము చేయుట కాజ్ఞాపించి, గరుత్మంతునిపోయి శ్రీరాముడు తనకు దర్శన మిచ్చుటకు సిద్ధముగానున్నాడని చెప్పి హనుమంతుని తనవద్దకు తీసుకరమ్మని పంపును.

హనుమంతునకు శ్రీరామ దర్శన మిచ్చుటకై తాను శ్రీరాముడ నయ్యెద ననియు బలరాముడు లక్ష్మణు డగుననియు చెప్పి, సీత యగుట కెవ్వరిని బిలుతునా యని శ్రీకృష్ణు డాలోచించుచుండ వస్తు వాహనాది ఐశ్వర్యములతో తులదూగుచుండిన సత్యభామ, అదియొక వేషధారణగా తలచి తాను నా సీతవేషము వేయుటకు ఒప్పుకొని వేషము మార్చుచుండును.

శ్రీరామ సంకీర్తనలచే శాంతింపబడి శ్రీరామ దర్శనమునకై వచ్చిన హనుమంతునిచే అప్పటికి అశోక సీతవేషముతోనుండిన సత్యాదేవి అవమానింపబడి ఖిన్నరై లోపలకు బోవును. హనుమంతుడు రామ దర్శనమునకు గరుత్మంతుని తొందరచేయును. శ్రీకృష్ణుని ప్రక్కనే సిద్ధముగా నుండిన రుక్మిణీదేవిని సీతగా మారుమని చెప్పి హనుమంతునకు సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న సమేతముగ పట్టాభిషిక్తులయిన శ్రీరామచంద్రుని దర్శన మొసగును. మిగతా కథ తెరపై చూచి ఆనందించుడు.

శ్రీకృష్ణుడు కైవసమగుట కుపాయములు వెదకుచున్న సత్యభామకు శ్రీకృష్ణుడే మాయావేషమున భర్తృవశీకరణ యంత్రమొకటిచ్చును. కాని ఆ యంత్రము పనిచేయక పోవుటచే శ్రీకృష్ణుడే దీనికంతకు కారణమని తెలిసికొని సత్యభామ తన వ్యర్థప్రయత్నమునకు చిన్నపోవును.

వసంతకుడను శ్రీకృష్ణుని చెలికాడు తన గయ్యాళిభార్యను లోపరచుకొనుటకై మాయావేషధారియొద్ద తానుగూడా ఒకయంత్రము పుచ్చుకొని వ్యర్థప్రయత్నుడగును. (హాస్యఘట్టం)

గంధమాదన పర్వతముపై తపస్సుచేయుచుండిన హనుమంతుడు శ్రీరాముని పునర్దర్శనమునకై కిష్కింధమీదుగా అయోధ్యకు బోవ [illegible] చేయును. మార్గమధ్యమున కిష్కింధప్రాంతములలో నారదుడాతని కెదురుపడి వానరకులవీరుడగు ద్వివిదుని సంహరించి బలరాముడు కిష్కింధ నాక్రమించెనని చెప్పెను. హనుమంతుడది విని క్రోధావేశమున బలరాముని మదమణచెదనని ద్వారకానగరమునకు బోయి వనమంతయు ధ్వంసము చేయును.

వనపాలురాతని పట్టజాలక బలరామునితో మొరపెట్టుకొందురు. బలరాముడా కోతిని బట్టి తెచ్చుటకు కొందరు సైనికులతో సేనాధిపతిని పంపును. అతడు హనుమంతునిచే దెబ్బలుతిని పరుగెత్తికొనివచ్చి ఆకోతి శక్తిసామర్థ్యములను బలరామునకు విన్నవించును.

బలరాముడు కోపముతో కోతిని పట్టుకొనుటకు స్వయముగా బోవ యత్నించుచుండ నారదప్రేరితుడై తనకంటె బలవంతుడు లేడని గర్వించియున్న గరుత్మంతుడు తానుబోయి ఆకోతిని తుండాగ్రమున కరచి బలరాముని పాదాగ్రముల చెంత బడవైచెదనని హనుమంతుని తెచ్చుటకు పోవును.

వనములో గరుత్మంతుడు హనుమంతునితో చాలవరకు పోరాడును. కాని హనుమంతుడు గరుత్మంతుని ఓడించి తన చేతులతో నాతనిపట్టి విసరివేయును. ఆ విసురుతో గరుత్మంతుడు సభాభవనమున శ్రీకృష్ణుని పాదముల వద్ద బడి కొంత తెప్పరిల్లి లేచి తనగర్వమునకు తగినశాస్తి అయినదనియు తన్ను మన్నింపవలయుననియు శ్రీకృష్ణుని వేడుకొనును.

ఎవ్వరును హనుమంతుని పట్టలేనందున బలరాముడుగ్రుడై స్వయముగా పోవుటకు నిశ్చయించును. శ్రీకృష్ణ, నారదులు హనుమంతునితో కయ్యము వలదని ఎంతచెప్పినను వినక కొంతమంది వీరులను తీసుకొని రథమునెక్కి బలరాముడు హనుమంతుని యొద్దకుపోవును.



# పాటలు — పద్యాలు

(1)

ప్రార్థన

శ్రీ యదుకుల గోపాలా ||శ్రీ||
శ్రితజన పరిపాలా, జయ ||శ్రీ||
హరికేశవ గోవిందా – నిరవధిక చిదానంద
ప్రతిభావిజయాధారా – పరమకృపా, సారాజయ ||శ్రీ||

(2) పాట

పౌరులు

మాతా గోమాతా ||మా||
నీజన్మమె పావనమమ్మా ||మా||
కసవును మేసే కాపరికీవు–అమృత మొసగెదవే, దేవీ ||మా||
యీత్యాగంబే నరులకున్న దో–యీభువిస్వర్గమె కాదా ||మా||

రుక్మిణి

పరమపురుషా గోవిందా – హరిముకుందా జగదానందా ||ప||

సత్య

సత్యా హృదయ సదనా – సరసమనోహర వదనా ||స||

భజన

నందునింట బెరిగినాడు – మందలోన దిరిగినాడు
బందెగాని కంసుజంపి – అందరి రక్షించినాడు

గోపికలు

ముజ్జగములు మురిపించే
మురళి ఈలగాడె
మా పజ్జ మెలగినాడె
మా పాలి నల్లవాడె॥

సుకాలీలు

యదుకులమున ఈనాడే
అవతరించినాడె
అజుని గన్నవాడె
చిన్నారి నల్లవాడె॥

నారద

మాధవా గోపాల బాల
మామవ కరుణాలవాల
దేవదేవా వాసుదేవా
దేవకీపుణ్యానుభావా॥

సత్య — పాట

కరుణించితివా గోపాలా నన్,
ఈలీలా ఈవేళా ॥
మురళీ మోహనా అందము జేసె
పరమభాగ్యమిక నాదేగా
పరభామలనూ సరకుసేయకా
ఆదరించితివా నాకడకే ॥
తనివితీర నీ యందము ద్రావి
మనసుదీరగా మాటాడి
నా నవయవ్వన భాగ్యము నీకే
కానుక సేయుదునా ॥

4. నారద — పద్యం

సీ॥ ఏ తపం బొనరించెనో తల్లి దేవకి
తనగర్భ మా పరమాత్ము భరింప
ఏ నోము నోచెనో ఆ నందసతి ఈవ
రాల భోజను చన్నుబాలు గుడుప
5 ఏ మేలు సైచెనో యింతి రుక్మిణియును
యీ శౌరి పట్టంపు దేవిగాగ
ఏ పూజ చేసిరో గోపాంగనలు తొల్లి
యీ రమావల్లభుతో రమింప

గీ॥ ఈ జగన్మోహనుండు నిన్నే వరించె
నామనోమందిరుండు ప్రాణప్రియుండు
ప్రేమవశుడంచు నింత గర్వింపనెంత
పూజచేసితో బంగరుపూలనీవు.

నారద — పాట

శరణం భవ కరుణామయి - కురు దీనదయాళో
6 కరుణారస వరుణాలయ - కరిరాజ కృపాళో ||శ||
వరనూపురధర సుందర - కరశోభిత వలయా
సురభూసుర భయవారక - ధరణీధర కృపయా,
త్వరయా హర భర మీశ్వర - సురవర్య మదీయం
మధుసూదన మధుసూదన - హర మామక దురితం ||శ||

సత్య — పాట

హా, ఆహా, రాడుగా
7 హా, రానేరాడుగా!
చంద్రికా, నీభాగ్యమేమే, ధన్యవే
చందురుడు నీ నీడ యింత బాయడే
నాపతికి ఆ ప్రేమ నాపై లేదుగా
నా వియోగవార్ధికే దరిలేదుగా ||హా||

కమల — పాట

పురుషులు సామాన్యులా
మరిపించి నమ్మింతురే ఈ ||పు||
ఏనూనముకడ ఆ గుసగుసలో
అసల నూరింతురే
అందక పొందక అరచే స్వర్గము
అగుబడ బలుకుదురే ఈ ||పు||
అధరము తేనె అంగిట విషము
మోసపోవలదే
ఇన్ని తెలిసి పతియెదుటికిరాగా
వెన్నైన కరగదవే ఈ ||పు||

సత్య — పాట

నేటితో నేటితో ||నే||
కైవసమైపోడే ||నే||
చరణదాసుగా చేయునే ||నే||
ఇక బృందావనికీ రేగెదవా
ఆ వ్రజభామలతో తిరిగెదవా
గోపాలా నాతో ఆటలా ||నే||
ఆ రుక్మిణికేం నీ ప్రియురాలా
నేనే కోరగా నా గోపాలా
వలపారడి చేసిపోదువా
ఇక సాగదులే నీ మాయా
నడిపింతునులే నా ఛాయలో ||నే||

సత్య — పద్యం

మ|| ఇక నా గీచినగీటు దాటనని రుద్దీబాస గావింపుమీ
అకలంక ప్రణయైక రాజ్యమున సత్యాదేవికే గాని వే
రిక ఎవ్వారికి భాగమీయవుగదా ఇంకెన్నడున్ రాధయిం
టికి పోవేగద రుక్మిణీనగరికేనిం బోనుపోనంచు ఆ
నక నా మంగళసూత్ర మంటుచు ప్రమాణం బింక గావింపుమా!

# నిర్మాతలు

డైరెక్టరు: ఘంటసాల బలరామయ్య

అసోషియేటు డైరెక్టర్లు: ఈమని సూర్యనారాయణమూర్తి
పి. వి. మాణిక్యం

కవి: కవితాకళానిధి
బలిజేపల్లి లక్ష్మీకాంతం

ఫోటోగ్రఫీ: పి. శ్రీధరరావు

సౌండు: ఇ. వి. జీవరత్నం

మ్యూజిక్: ఒ. ఆర్. రావు

ఆర్టుడైరక్టరు: టి. వి. ఎస్. శర్మ

ఆర్కెష్ట్రా: హెచ్. ఎం. వి. కంపెనీ

ఎడిటరు: పి. వి. మాణిక్యం

మేకప్: కె. గోపాలరావు

ప్రొడక్షన్ చీఫ్: వెన్నెలగంటి కోటేశ్వరరావు

స్టూడియో:
న్యూటోన్ స్టూడియోస్

హనుమంతుడు—పాట

11 పావనారామా, పతిత పావనా రామ
తారకానామా, భయసంతారక నామా ||పా||

బలరాముడు—పద్యం

మ|| హనుమంతుండగుగాక వానిజనకుం, డా కాలమందుండి మొ
ల్చిన జే జే యగుగాక ఆవనచరుం, జీతంబుతో దెత్తు కా
12 ననకుంజంబులకేగని గిరిగుహాంతస్సీమలం దాగని
మనలీలామృగశాలలో నునిచి త్రిమ్మండంచు నాడింపనే.

బలరాముడు—పాట

ఆరే వనచరా, మేరమీరి కారులరవకు
దురమున నిల్వరా వనచరా||
సురవిరోధి, వరశిరోధిచయముల
13 నరికినహాలధరు బిరుదము నెరుగుము నిక ||ఆ||
ఎరుక లేని బిరుదుల్గా నీ దురభిమానితనము
చాటిత్రివిరా
తరతమ మెరుగవురా, హరిహరాదు లెదురా
బలునితో
దురముకోరి నిలువకోరి, తరుచర పరువకు
మదె హలధారీ
నినువిరించి కనికరించి కాచిన,
మనతరమా, వనచరమా, కావరమా? ||ఆ||

భజన — పాట

రామ సీతా రామ శ్రీరఘురామా రాఘవా||
రామా పావననామా మేఘశ్యామా, మంగళధామా ||రా||
14 దశరథనందన శ్రీరామా
దశముఖమర్దన శ్రీరామా
తరుచరపతిహిత శ్రీరామా
తారకనామా శ్రీరామా ||రా||

బెజవాడ ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె–1943